క్లుప్తంగా

అయ్యప్పస్వామికి విశేష పూజలు

నెల్లూరు(బృందావనం): నగరంలోని అయ్యప్ప దేవస్థానంలో స్వామి, మహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలను శుక్రవారం నిర్వహించారు. భక్తులు విశేషంగా తరలివచ్చి దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అయ్యప్ప సేవా సమాజ అధ్యక్ష, కార్యదర్శులు గూడల శేషగిరిరావు, కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య తదితరులు పర్యవేక్షించారు.

అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు

నెల్లూరు రూరల్: వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి కూరగాయల మార్కెట్ వరకు ర్యాలీని నెహ్రూ యువ కేంద్రం, ఎన్నెస్సెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. వీఎస్‌యూ రిజిస్ట్రార్ సునీత, ఎన్నెస్సెస్ కో ఆర్డినేటర్ అల్లం ఉదయ్ శంకర్, జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ వర్సిటీ టోర్నీకి ఎంపిక

నెల్లూరు (టౌన్): పెన్‌కాక్ సెలాట్ ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నీకి నారాయణ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. టోర్నీకి ఎంపికైన విద్యార్థులను నగరంలోని కళాశాలలో శుక్రవారం అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. బెంగళూరులో ఈ నెల 14 నుంచి 16 వరకు నిర్వహించనున్న టోర్నీలో వీరు పాల్గొననున్నారని చెప్పారు. కళాశాల కన్వీనర్ వరప్రసాద్, ఏజీఎం శ్రీధర్, హెడ్స్ మురళి, సుబ్రహ్మణ్యం, పీడీలు ప్రసాద్, అనూరాధ పాల్గొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

నెల్లూరు(అర్బన్): ఎండల తీవ్రత పెరిగిన తరుణంలో వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ విశ్రాంత డాక్టర్ చంద్రహాస్ పేర్కొన్నారు. నగరంలోని వీఆర్సీ గ్రౌండ్స్‌లో వాకర్స్, తదితరులకు ఉచిత మెడికల్ క్యాంపును వీఆర్సీ వాకర్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సీనియర్ సిటిజన్లకు రక్త, బీపీ, షుగర్ తదితర పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మెడికల్ అండ్ హెల్త్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి, లాఫింగ్ క్లబ్ డైరెక్టర్ శ్రీనివాసన్, రాష్ట్ర ఉద్యోగ సంఘాల మాజీ వైస్ చైర్మన్, క్లబ్ సెక్రటరీ రియాజ్ అహ్మద్, డాక్టర్లు భాస్కర్‌రావు, పెంచలయ్య, రవీంద్రనాథ్ టాగూర్, ఈశ్వరరెడ్డి, సెంట్రల్ జైల్స్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ఎమ్వీఐ ఆజాద్ జకీర్, న్యాయవాది నన్నేసాహెబ్, వాకర్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ బాటిళ్ల పంపిణీ

నెల్లూరు(అర్బన్): నగరంలోని జీజీహెచ్‌లో నిర్వహిస్తున్న సదరమ్ రీ వెరిఫికేషన్‌కు హాజరైన దివ్యాంగులు, సహాయకులు, ఇతరులకు మజ్జిగ బాటిళ్లను, తాగునీటిని శుక్రవారం సరఫరా చేశారు. హెచ్‌డీఎస్ అభ్యర్థనతో వీటిని బ్రహ్మాస్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ నాగమణి అందజేశారు. హెచ్‌డీఎస్ కమిటీ కో ఆర్డినేటర్ మడపర్తి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు మల్లికార్జున, అబీదా, యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ నేత నరమాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ‘పల్లెకు పోదాం’

నెల్లూరు రూరల్: విడవలూరు మండలం చౌకిచర్లలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

లార్వా సర్వే పరిశీలన

నెల్లూరు(అర్బన్): ఫ్రైడే.. డ్రైడేను పురస్కరించుకొని చంద్రమౌళీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లార్వా సర్వేను జిల్లా మలేరియా నివారణ విభాగ సహాయాధికారి నాగార్జునరావు పరిశీలించారు. నీటి తొట్టెలు, డ్రమ్ములను గమనించారు.

శోభాయాత్రపై సమన్వయ సమావేశం

నెల్లూరు(క్రైమ్): నగరంలో ఆదివారం నిర్వహించనున్న శోభాయాత్రను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మతపెద్దలతో సమన్వయ సమావేశాన్ని ఏఎస్పీ సౌజన్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోరారు. నగర, రూరల్, ట్రెయినీ డీఎస్పీలు సింధుప్రియ, ఘట్టమనేని శ్రీనివాసరావు, శివప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంయూ నేతల నిరసన

నెల్లూరు సిటీ: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎన్‌ఎంయూ జిల్లా కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం చేపట్టిన నిరసనలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ భద్రత సర్క్యులర్‌ను అమలు చేయడంతో పాటు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరారు.





అల్లీపురం డంపింగ్ యార్డులో ఏర్పాటు చేసిన యంత్రాలు

డంపింగ్ యార్డులకు మోక్షం

- తరగనున్న చెత్త కొండలు
- పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు
- వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌కు తరలింపు
- పరిసర ప్రాంత ప్రజలకు ఉపశమనం

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థ పరిధిలో సేకరించిన చెత్తను తరలించే అల్లీపురం, దొంతాలి డంపింగ్ యార్డులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. లక్షల టన్నుల్లో పేరుకుపోయిన చెత్త కొండలను బయో మైనింగ్ పద్ధతిలో తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. సేకరించిన చెత్తను ఏళ్ల తరబడి డంపింగ్ యార్డుల్లో వేయడంతో పేరుకుపోయాయి. ఇవి నగరానికి శివార్లలో ఉండటంతో ఆ ప్రాంతాల్లో నివాసం ఉండే వారికి దుర్గంధ బెడద తప్పడంలేదు. ముఖ్యంగా గాలి ఎక్కువగా వీచినా, వర్షాలు పడినా నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా, తాత్కాలిక చర్యలే తప్ప శాశ్వత పరిష్కారం లభించలేదు.

భారీ యంత్రాలతో తొలగింపు షురూ..

స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా కొనసాగుతున్న డంపింగ్ యార్డుల్లో నిల్వ ఉన్న చెత్తకు మోక్షం కలిగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించిన టెండర్లను ఇటీవల పిలిచారు. వీటిని దక్కించుకున్న కాంట్రాక్టర్.. డంపింగ్ యార్డులోని చెత్తను తొలగించేందుకు గానూ భారీ యంత్రాలను ఏర్పాటు చేసి పనులను ప్రారంభించారు.

నిత్యం 300 టన్నుల చెత్త

54 డివిజన్లుగా విస్తరించిన నగరంలో నిత్యం 300 టన్నుల వరకు చెత్త ఉత్పత్తవుతోంది. దీన్ని అల్లీపురంవైపు వెళ్లే రహదారి పక్కన 6.7 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డుకు తరలిస్తుంటారు. అక్కడి నుంచి దొంతాలిలో 20 ఏకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డుకు పంపుతారు. అధికారుల లెక్కల మేరకు దాదాపు 20 ఏళ్ల కుపైగా తరలించిన చెత్త.. 26.7 ఎకరాల విస్తీర్ణంలో సుమారు నాలుగు లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుందని అంచనా. చెత్తలోని రాళ్లు, మట్టిని యంత్రాల ద్వారా వేరుచేసి మిగిలిన దాన్ని గుంటూరులోని వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌కు తరలించనున్నారు. వేరు చేసిన మట్టి, రాళ్లను పల్లపు ప్రాంతాలకు పంపనున్నారు.

ప్రజలకు ఊరట

డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను తొలగించడం ద్వారా పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఉపశమనం లభించనుంది. ఏళ్ల తరబడి పేరుకపోయిన చెత్తతో నగరంలోని యనమలపాళెం, నవాబుపేట, పుల్లమ్మసత్రం, మంగళవీధి, దొంతాలి గ్రామ పరిసర ప్రాంతాల వారు తీవ్ర దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. భూగర్భ జలాలూ కలుషితమై రోగాల బారిన పడుతున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో వీరి కష్టాలు త్వరలో తీరనున్నాయి.

చర్యలు చేపడుతున్నాం

అల్లీపురం, దొంతాలి డంపింగ్ యార్డుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు చేపడుతున్నాం. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో టెండర్లు ఖరారు కావడంతో పాటు పనులు జరుగుతున్నాయి. దాదాపు నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించేలా చూస్తున్నాం. మూడు నెలల్లో ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నాం. ఆ తర్వాత ఏ రోజు సేకరించిన చెత్తను అదే రోజే గుంటూరులోని వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌కు తరలించేలా యత్నిస్తాం. దీంతో చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ఆస్కారం ఏర్పడనుంది.

– సూర్యతేజ, కమిషనర్

దాతల సహకారంతో బోన్‌మ్యారో ఆపరేషన్లు

నెల్లూరు(అర్బన్): మద్రాస్ బస్టాండ్ సమీపంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తలసేమియా సెంటర్‌లో చికిత్స పొందుతున్న ముగ్గురు చిన్నారులకు దాతల సహకారంతో బోన్‌మ్యారో చికిత్స చేయించనున్నామని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ వాకాటి విజయకుమార్‌రెడ్డి, తలసేమియా సెంటర్ కన్వీనర్ డాక్టర్ సీత పేర్కొన్నారు. ఈ మేరకు తలసేమియా కేంద్రంలో విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడారు. రెండు నుంచి ఎనిమిదేళ్లలోపు వయస్సు ఉండి చికిత్స పొందుతున్న ముగ్గురు చిన్నారులకు బెంగళూరులోని మహావీర్ జైన్ హాస్పిటల్లో బోన్‌మ్యారో ఆపరేషన్లు చేయించేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. ఒక్కొక్కరికీ రూ.35 లక్షల చొప్పున ఖర్చవుతుందని, దీనికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు బెంగళూరులో ఉండే సంకల్ప ఫౌండేషన్ సహకారం అందించారని పేర్కొన్నారు.

పోషణ్ పక్వాడా పక్షోత్సవాలు



నెల్లూరు(వీఆర్సీసెంటర్): తూకుమానుమిట్ట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా పక్షోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగలక్ష్మీదేవమ్మ, టీచర్లు రాధ, హేమ, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

ఘన సన్మానం



నెల్లూరు (బృందావనం): ఉగాది పురస్కారాన్ని అందుకున్న కవి ఈతకోట సుబ్బారావు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను అందుకున్న విశాలాక్షి వృద్ధాశ్రమ నిర్వాహకుడు కోసూరు రత్నాన్ని 25 కళాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. గాంధీబొమ్మ సమీపంలోని కళాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి, బుల్లితెర నటుడు దోర్నాల హరిబాబు, కన్వీనర్లు అమీర్‌జాన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించరూ..

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలంటూ సామూహిక అర్జీల సమర్పణ కార్యక్రమాన్ని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టారు. కమిషనర్ లేకపోవడంతో నగరపాలక సంస్థ మేనేజర్ ఇనాయతుల్లాకు అర్జీని అందజేసి సమస్యల తీవ్రతను వివరించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పెంచలనరసయ్య, సీఐటీయూ నెల్లూరు నగర కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడారు. మంత్రి నారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లూరు నగరపాలక సంస్థలో రెండు నెలలుగా జీతాలివ్వకపోవడం దారుణమన్నారు. మాలకొండయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు అశోక్, మట్టిపాటి శ్రీనివాసులు, కామాక్షమ్మ, సుజాతమ్మ, తాళ్లూరు లోకేష్, సలోమీ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డీఎం - 1

నెల్లూరు సిటీ: డయల్ యువర్ డీఎం - 1 కార్యక్రమాన్ని ఒకటో డిపో మేనేజర్ మురళీకృష్ణ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు ఫోన్ చేసి సూచనలు తెలియజేశారు. కోవూరుకు సిటీ బస్సు సౌకర్యాన్ని కల్పించడంతో పాటు ఇనమడుగు సెంటర్‌లోని కావలి నాన్‌స్టాప్ బుకింగ్ పాయింట్‌ను కోవూరుకు మార్చాలని సురేష్‌రెడ్డి కోరారు. కొత్త వంగల్లు బస్సును బ్రహ్మారెడ్డిపాళెం మీదుగా నడపాలని రమణయ్య విజ్ఞప్తి చేశారు. దీనిపై ఉన్నతాధికారులతో మాట్లాడతానని మేనేజర్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో జంబుమహర్షి యాగం

నెల్లూరు (బృందావనం): మూలాపేటలోని ద్రౌపదీదేవి సమేత కృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానంలో జంబుమహర్షి యాగాన్ని జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్, శ్రీధర్, ఆనంద్, కామేశ్వరరావు, దుష్యంత్ ప్రసాద్, సెంథిల్‌కుమార్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆడిట్ నిర్వహణ సక్రమంగా ఉండాలి

నెల్లూరు(పొగతోట): ప్రభుత్వ నిధులు, ట్యాక్స్‌లు, ఖర్చులకు సంబంధించిన ఆడిట్ నిర్వహణ, రికార్డులు పక్కాగా ఉండాలని జిల్లా ఆడిట్ అధికారి తిరుపతయ్య సూచించారు. ఈ మేరకు నగరంలోని జెడ్పీ కార్యాలయంలో వివిధ మండలాల ఎంపీడీఓ కార్యాలయాల సూపరింటెండెంట్లతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. డిప్యూటీ సీఈఓ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పార్కిన్సన్స్ వ్యాధిపై అవగాహన అవసరం

నెల్లూరు(అర్బన్): నాడీ రుగ్మతల్లో ఒకటైన పార్కిన్సన్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని తగు జాగ్రత్తలు పాటించాలని అపోలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి న్యూరాలజీ విభాగాధిపతి బిందుమేనన్ పేర్కొన్నారు. ప్రపంచ పార్కిన్సన్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని అపోలో ఆస్పత్రిలో రోగులు, వారి కుటుంబసభ్యులకు శుక్రవారం అవగాహన కల్పించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశంలో ఈ వ్యాధి వేగంగా పెరుగుతోందని చెప్పారు. ప్రారంభ దశలోనే గుర్తిస్తే పెరగకుండా అరికట్టొచ్చని తెలిపారు. ఆస్పత్రి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్‌సతీష్, న్యూరాలజిస్ట్ రష్మి, డాక్టర్ ముత్తరాజు శివశంకర్, ఆస్పత్రి యూనిట్ హెడ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో పురోగతిపై సమీక్ష

నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శుక్రవారం నిర్వహించారు. నగరంలోని తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 303 పనుల్లో 291 పనులు జరుగుతున్నాయని చెప్పారు.

తలసేమియా కేంద్రానికి విరాళం

నెల్లూరు(అర్బన్): రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తలసేమియా కేంద్రానికి రూ 2.5 లక్షలను వేదాయపాళెంలోని మైథిలీ స్కూల్ అధినేత మనోహర్‌రెడ్డి జ్ఞాపకార్థం భార్య మైథిలి, కుమార్తె శశిప్రియ శుక్రవారం అందజేశారు. మద్రాస్ బస్టాండ్ సమీపంలోని తలసేమియా కేంద్రంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ వాకాటి విజయకుమార్‌రెడ్డి, సెంటర్ కన్వీనర్ సీత, డాక్టర్ రమ్యకు చెక్కును ఇచ్చారు.

రాజరాజేశ్వరి ఆలయంలో చండీహోమం

నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో రాహుకాల దీపాలను వెలిగించి విశేష పూజలను శుక్రవారం నిర్వహించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, జాకెట్, 108 నిమ్మకాయల మాలను సమర్పించారు. అనంతరం చండీహోమాన్ని వేడుకగా జరిపారు. ఈఓ కోవూరు జనార్దన్‌రెడ్డి పర్యవేక్షించారు.

కనులపండువగా పంగున్యుత్తర కల్యాణం

నెల్లూరు(బృందావనం): నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానంలో రంగనాయకి, రంగనాథుడికి పంగున్యుత్తర కల్యాణాన్ని కనుల పండువగా శుక్రవారం నిర్వహించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

పూలేకు నివాళులు

నెల్లూరు(అర్బన్): దర్గామిట్టలోని ఎన్జీఓ కార్యాలయంలో జ్యోతిరావుపూలే జయంతిని ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మన్నేపల్లి పెంచలరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్కాకుల పెంచలయ్య, నేతలు కిరణ్‌కుమార్, రాజేంద్రప్రసాద్, విజయకుమార్, కృష్ణకుమార్, రామకృష్ణారెడ్డి, మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూలే జయంతి



నివాళులర్పిస్తున్న కలెక్టర్



జిల్లా పోలీస్ కార్యాలయంలో..

నెల్లూరు (టౌన్): వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నగరంలో శుక్రవారం నిర్వహించారు. సమగ్రశిక్ష కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమగ్రశిక్ష ఏపీసీ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

- మహాత్మాగాంధీనగర్‌లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పూలే జయంతి వేడుకలను రిపబ్లిక్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య, లీలాకృష్ణయాదవ్, అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఖాజారహంతుల్లా, మహిళా కార్యదర్శి ఇందిర, ఉపాధ్యాయులు సునీత, రవీంద్ర పాల్గొన్నారు.
- కొండాయపాళెంలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.
- దర్గామిట్టలోని నగరపాలక ప్రాథమికోన్నత పాఠశాలలో పూలే జయంతిని బీటీఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. బీటీఏ వ్యవస్థాపకుడు రమణయ్య, నేతలు మనోజ్, ప్రసాద్, శ్రీనివాస్, శంకరయ్య, రఘురామయ్య, రవీంద్ర, మస్తాన్, కృష్ణ, హరి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(క్రైమ్): నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఏఎస్పీ సౌజన్య నివాళులర్పించారు.

నెల్లూరు (లీగల్): జిల్లా కోర్టు సముదాయంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్‌రెడ్డి, సుందరయ్యయాదవ్, శ్రీహరినారాయణ, గోపాల్‌రెడ్డి, కుడుముల రవికుమార్, జల్లి పద్మాకర్, శీనయ్య, దాసరి రాజేంద్రప్రసాద్, నాగరాజుయాదవ్, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): మినీబైపాస్‌లోని పూలే విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తలారి బాలసుధాకర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నేతలు మోహన్‌రెడ్డి, గణేష్‌బాబు, రాజేష్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

- రాష్ట్రంలో బీసీ గణనను వెంటనే చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. అనంతరం పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. నేతలు సుధీర్, మల్లికార్జునరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.
- జ్యోతిరావు పూలే విగ్రహానికి ముదిరాజ్ సంఘ నేత కనకట్ల రఘురామ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నరసింహులు, బలరామయ్యనాయుడు, విజయరాఘవేంద్ర, రాజేంద్రప్రసాద్, సాయిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.
- పూలే దంపతుల విగ్రహాలకు చేతివృత్తుల సమన్వయ కమిటీ, వడ్డెర వృత్తిదారుల సంఘ రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నేతలు వెంకటేశ్వర్లు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.
- నగరంలోని డీసీఓ కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. డీసీఓ కార్యాలయ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు శ్రీలత, ఉమామహేశ్వరి, సీనియర్ ఇన్‌స్పెక్టర్ రసూల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.
- విద్యుత్ భవన్‌లో పూలే చిత్రపటానికి ఈఈలు శేషాద్రిబాలచంద్ర, శ్రీధర్ నివాళులర్పించారు.

నెల్లూరు(బారకాసు): జ్యోతిరావు పూలే స్ఫూర్తిని నేటి సమాజంలో నింపుదామని పలువురు పేర్కొన్నారు. మినీబైపాస్‌లోని పూలే దంపతుల విగ్రహాలకు జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్ తదితరులు కేక్‌ను కట్ చేశారు. వీఎస్‌యూ ప్రొఫెసర్ సుబ్బారెడ్డి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ముక్కు రాధాకృష్ణగౌడ్, ప్రధాన కార్యదర్శులు కాయల మధు, పోలిచెర్ల ఉదయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరకాల శివగౌడ్, దుష్యంత్, వెంకటేశ్వరరెడ్డి జిల్లా కార్యదర్శులు పైడి తేజ, మునిబాబు, న్యాయసలహా కార్యదర్శి నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్ కార్యాలయంలో..



డీసీఓ కార్యాలయంలో..



జెడ్పీ కార్యాలయంలో..

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): మినీబైపాస్‌లోని పూలే దంపతుల విగ్రహాలకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్ తదితరులు నివాళులర్పించారు.

- బీసీ విద్యార్థి యువజన సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కన్వీనర్ ఉల్లిపాయల మురళీకృష్ణయాదవ్, నేతలు మహేష్‌రాజు, సుధీర్‌యాదవ్, రవి, విజయ్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.
- బీసీ సంఘాల నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ సమన్వయ కమిటీ చైర్మన్ బొమ్మి నాగకిశోర్, సమన్వయ కమిటీ కన్వీనర్ బుధవరపు బాలాజీ, దేవరాల సుబ్రహ్మణ్యం, భాస్కర్‌గౌడ్, పలమాల శ్రీహరియాదవ్, తాళ్లూరి రాము, కిన్నెర మాలకొండయ్య, నక్కా దినేష్, పద్మజాయాదవ్, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు (పొగతోట): జెడ్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఈఓ విద్యారమ తదితరులు పాల్గొన్నారు.



జనతా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



సమగ్రశిక్ష కార్యాలయంలో..

దళితులకు ప్రత్యామ్నాయం చూపాలి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): అయ్యప్పగుడి సమీపంలోని ఉడ్‌కాంప్లెక్స్ రోడ్డు వద్ద 25 కుటుంబాల దళితులు ఉంటున్నారని, రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో వీరి నివాసాలను తొలగించడం దారుణమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఏపీఐఐసీ కార్యాలయం వద్ద విలేకరులతో శుక్రవారం వారు మాట్లాడారు. కొన్నేళ్లుగా ఆ ప్రాంతంలో ఉంటున్న వారి నివాసాలను తొలగించడం దారుణమని, ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏపీఐఐసీ జీఎంకు వినతిపత్రాన్ని అందజేశారు. నేతలు పెంచలనరసయ్య, మాలకొండయ్య, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, తిరుపతయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని వివిధ సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా శనివారం ఉండదని నెల్లూరు టౌన్ ఈఈ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటేశ్వరపురం సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ గాంధీగిరిజనకాలనీ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా గాంధీగిరిజన కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం రెండు వరకు సరఫరా ఉండదని చెప్పారు.

- రైతుబజార్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ తడికలబజార్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా తడికలబజార్ సెంటర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.
- తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్న నేపథ్యంలో మాగుంట లేఅవుట్, మినీ బైపాస్ రోడ్డు, లెక్చరర్స్ కాలనీ, కొండాయపాళెం, వనంతోపు, సప్తగిరికాలనీ, ఆర్టీఏ కార్యాలయం, పడారుపల్లి, కల్యాణ్‌నగర్, సంఘమిత్ర స్కూల్, సక్కలగుంట తదితర ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12.30 వరకు సరఫరా ఉండదని వివరించారు.
- నారాయణరెడ్డిపేట సబ్‌స్టేషన్లో మరమ్మతుల కారణంగా కోడూరుపాడు, నారాయణరెడ్డిపేట, నవలాకులతోట, కొత్తకాలువ, ఇండస్ట్రియల్ ఏరియా, అల్లీపురం, పెద్దచెరుకూరు, గుడిపల్లిపాడు, చింతారెడ్డిపాళెం, రాజుపాళెం తదితర ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని ఏఈ శ్రీలక్ష్మి పేర్కొన్నారు.